01ATP19F_01ATP19F.qxd 20-01-2024 PM 11:19 Page 1




అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

ఆదివారం 21 జనవరి 2024 పేజీలు : 04


# తెలుగువారి గుండెల్లో చిరస్మరణీయులు ఎన్టీఆర్..!

- ఉరవకొండలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధరేశ్వరి
- హాజరైన ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్, మాజీ ఎమ్మెల్యే వరదాపురం సూర్యనారాయణ
- స్థల, విగ్రహ దాతలతో కలిసి ఎడ్లబండిలో జరిగిన ఊరేగింపులో పాల్గొన్న పురంధరీశ్వరి
- ఎన్టీఆర్ విగ్రహావిష్కరణకు పార్టీలకు అతీతంగా వేల సంఖ్యలో తరలివచ్చిన అభిమానులు



ఉరవకొండలో నందమూరి తారక రామారావు విగ్రహాన్ని ఆవిష్కరించి నమస్కరిస్తున్న కేంద్ర మాజీ మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధరేశ్వరి. చిత్రంలో ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్, మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ తదితరులు

**ఉరవకొండ, జనవరి 20 ప్రభాతవార్త**

ప్రతి తెలుగువారి గుండెల్లో ఎన్టీఆర్ చిరస్మరణీయులని కేంద్ర మాజీ మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, ఎన్టీఆర్ తనయ దగ్గుబాటి పురంధరేశ్వరి అన్నారు. పట్టణంలోని బళ్లారి బైపాస్ రోడ్డులో ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఎదురుగా కొత్తగా ఏర్పాటు చేసిన విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహాన్ని శనివారం మధ్యాన్నం ఆమె ఆవిష్కరించగా స్థానిక ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్, ధర్మవరం మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. విగ్రహావిష్కరణకు ముందు స్థలదాత, నిర్మాణకర్తలు దగ్గుబాటి సౌభాగ్య, శ్రీరామ్, విగ్రహ దాత దగ్గుబాటి యుగంధర్, దగ్గుబాటి చంద్రమౌళి కుటుంబాలతో కలిసి సర్వాంగ సుందర ంగా ముస్తాబు చేసిన ఎండ్లబండి ఎక్కి పురంధరేశ్వరి పట్టణంలో భారీ ఊరేగింపులో పాల్గొన్నారు. విగ్రహావిష్కరణ అనంతరం దగ్గుబాటి పురంధరేశ్వరి మాట్లాడుతూ రాయలసీమ దత్తపుత్రుడు ఎన్టీఆర్ అని ఆయన స్వర్గస్తులై 28 సంవత్సరాలు గడిచిపోయినా అందరి హృదయాల్లో చిరస్మరణీయంగా ఉన్నారన్నారు. సమాజమే దేవాలయం పేద ప్రజలే దేవుళ్ళు అని రాజకీయాలను ప్రజాసేవకు ఎలా వినియోగించాలో చేసి చూపారన్నారు. రాముడు, క్రిష్ణుడే కాదు ప్రతి నాయకులైన రావణుడు, దుర్యోధనుడి పాత్రల్లోనూ అలరించి కీర్తింపబడ్డారన్నారు. పుట్టిన ప్రతివాడు మరణించక తప్పదని ఎవరి పుట్టుక వల్ల వారి కుటుంబానికి, జాతికి పేరు ప్రఖ్యాతలు వస్తాయో అదే నిజమైన జన్మని నమ్మి ఆచరించిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. తెలుగుజాతి ఆత్మగౌరవంతో ముందుకు నడుస్తోందంటే అది ఎన్టీఆర్ జాతికి తెచ్చిన గుర్తింపే అన్నారు. అంతకుముందు మిగతా 4 లో...

## సీయం జగన్ పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

**-మంత్రి పెద్దిరెడ్డితో చర్చించిన ముఖ్యమంత్రి ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ తలశిల రఘురాం**

**-ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డిల అభిప్రాయం తెలుసుకున్న మంత్రి**



ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ముఖ్యమంత్రి కార్యక్రమాల కో ఆర్డినేటర్ తలశిల రఘురాం, కలెక్టర్ బి.గౌతమి, ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

**ఉరవకొండ, జనవరి 20 ప్రభాతవార్త**

ఈనెల 23న ఉరవకొండకు రానున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి పర్యటన ఏర్పాట్లను శనివారం రాష్ట్ర విద్యుత్, అటవీ, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక, భూగర్భ గనులశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పరిశీలించారు. జిల్లా కలెక్టర్ బి.గౌతమి, ముఖ్యమంత్రి ప్రోగ్రాం కో ఆర్డినేటర్ తలశిల రఘురాం, ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, జిల్లా ఎస్పీ కేకేఎన్.అన్బురాజన్, ఏపీఐఐసీ ఛైర్మెన్ మెట్టు గోవిందరెడ్డి తదితరులతో కలిసి ఆయన తొలుత పట్టణ శివారు అనంతపురం-బళ్లారి 42వ జాతీయ రహదారిలోగల భారత్ పెట్రోల్ బంకు పక్కన ఏర్పాటు చేస్తున్న సభా స్థలిను, హెలీపాడ్, వాహనాల పార్కింగ్‌కు నిర్ధేశించిన పట్టణంలోని ప్రభుత్వ మిగతా 2 లో...

## భావి తరాలకు చిరుధాన్యం ప్రాధాన్యత తెలపాలి

**- చిరుధాన్యాలతో రైతకు ఆదాయంతోపాటు ప్రజలకు ఆరోగ్యం**

**- ఆర్డిటి ప్రోగ్రామ్ డైరెక్టర్ మాంఛో ఫెర్రర్ వెల్లడి - అనంతలో ప్రారంభమైన చిరుధాన్యాల పండుగ**



చిరుధాన్యాల పండుగ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఆర్డిటి ప్రోగ్రామ్‌డైరెక్టర్ హాంఛో ఫెర్రర్

**అనంతపురం, జనవరి 20 ప్రభాతవార్త బ్యూరో**

ఒకప్పుడు చిరుధాన్యాలను సాధారణంగానే వాడుతూనే వచ్చే వాళ్లం. నేడు అది ప్రత్యేకంగా మారాయి. భావితరాలకు ఆరోగ్యాన్ని అందివ్వాలంటే చిరుధాన్యాల ప్రాధాన్యతను తెలియజేయాల్సిన అవసరం ఉందని ఆర్‌డిటి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మాంఛో ఫెర్రర్ వెల్లడించారు. అనంత చిరుధాన్యాల పండుగ పేరుతో స్వచ్ఛంద సంస్థలు సంయుక్తంగా చేపట్టారు. శనివారం ప్రారంభమైన ఈ చిరుధాన్యాల పండుగ సోమవారం వరకు మూడు రోజులపాటు జరగనున్నాయి. అనంతపురం ఆర్ట్స్ కళాశాల మైదానంలో ప్రారంభమైన ఈ మేళాను ఆర్డిటి ప్రోగ్రామ్ డైరెక్టర్ మాంఛో ఫెర్రర్ ప్రారంభించారు. ఈయనతోపాటు నగర మేయర్ వసీం, ప్రకృతి వనం ప్రసాద్, ఎఎఫ్ ఎకాలజీ డైరెక్టర్లు వైవి.మల్లారెడ్డి, సీనియర్ జర్నలిస్టు పతంగి రాంబాబు, సిసిడి డైరెక్టరు త్రిలోచన్ శాస్త్రి, ఎఆర్ఎస్‌కె మిగతా 4 లో...

### మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికు

## అంగన్‌వాడీల నిరసన సెగ..!

- ఉరవకొండలో మంత్రి కాన్వాయ్‌కు అడ్డుపడి చుట్టుముట్టిన అంగన్‌వాడీలు
- అరగంటపాటు వాహనాల్లోనే మంత్రి, కలెక్టర్, ఇతర ప్రజాప్రతినిధులు
- న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని నినాదాలు చేసిన అంగన్‌వాడీలు
- అతికష్టంమీద అంగన్‌వాడీలను పక్కకు లాగేసి కాన్వాయ్‌కు దారిచ్చిన పోలీసులు
- పోలీసులతో పెనుగులాటతో కిందపడి గాయపడిన 8 మంది అంగన్‌వాడీలు



మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కాన్వయ్‌ను అడ్డుకొంటున్న అంగన్‌వాడీలు

**ఉరవకొండ, జనవరి 20 ప్రభాతవార్త**

రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డికు అంగన్‌వాడీల సెగ తగిలింది. వేతనాలు పెంచాలని, సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు గ్రాట్యుటీ అమలుచేసి ఇతర సమస్యలను పరిష్కరించాలని 40 రోజులుగా అంగన్‌వాడీలు నిరవధిక సమ్మె చేస్తున్న విషయం తెలిసిందే. ఈనెల 23న రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగనోమహన్‌రెడ్డి ఉరవ కొండ పర్యటనకు వస్తున్న సంద ర్భంగా ఏర్పాట్లను పర్యవేక్షించ డానికి గాను జిల్లా ఇంచార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి శనివారం ఉరవకొండకు వచ్చి అనంతపురం-బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారి పక్కన సభాస్థలిను పరిశీలించిన అనంతరం కలెక్టర్ బి.గౌతమి, ముఖ్యమంత్రి ప్రోగ్రాం కో ఆర్డినేటర్ తలశిల రఘురాం, ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి మిగతా 4 లో...

## ఎంపి స్థానంలో వైసిపి వ్యూహాలకు టిడిపి ప్రతి వ్యూహం

- ❖ గతంలో ఎప్పుడూ లేని విధంగా అనంతపురం పార్లమెంట్ వైసీపీ కురుబలకు కేటాయింపు
- ❖ హిందూపురం పార్లమెంట్‌ను వాల్మీకులకు కేటాయింపు
- ❖ అదే దారిలో తెలుగుదేశం పార్టీ ఆలోచన
- ❖ హిందూపురం టిడిపి ఎంపి అభ్యర్థిగా కాలవ శ్రీనివాసులు..?
- ❖ అనంతపురం టిడిపి ఎంపి అభ్యర్థిగా బికె.పార్థసారధి..?



శంకర్‌నారాయణ



బికె పార్థసారధి



శాంత



కాలవ శ్రీనివాసులు

**అనంతపురం, జనవరి 20 ప్రభాతవార్త బ్యూరో**

రాబోయే శాసనసభ, లోక్ సభ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని వైసీపీ నియోజకవర్గ సమన్వయ కర్తలను జాబితాల వారీగా విడుదల చేస్తూ వేగంగా అడుగులు వేస్తోంది. ఇప్పటికే నాలుగు జాబితాలు ప్రకటించి పలు ఎమ్మెల్యే స్థానాలకు, కొన్ని ఎంపి స్థానాలకు అభ్యర్థులను ప్రకటించి ఐదో జాబితాను ప్రకటించేందుకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సన్నద్ధం అవుతున్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లా పరిధిలోని అనంతపురం, హిందూపురం లోక్ సభ స్థానాలకు కూడా రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ముందస్తుగా అభ్యర్థులను ప్రకటించి వైసీపీ దూకుడు ప్రదర్శిస్తోంది. దశాబ్దాల కాలం నుంచి ప్రధాన రాజకీయ పార్టీలు ఎప్పుడు అనంతపురం పార్లమెంట్ సీటును కురుబలకు కేటాయించలేదు. కురుబ సామాజిక వర్గం తరపున అనంతపురం పార్లమెంట్ నుంచి ఎవరూ గెలుపొందలేదు. ఈ నేపథ్యంలో అనంతపురం లోక్ సభలోని కురుబ సామాజిక వర్గం ఓట్లను ప్రత్యేకంగా ఆకర్షించేందుకు వైసీపీ పెనుకొండ శాసనసభ్యులు శంకర్‌నారాయణను అనంతపురం పార్లమెంట్ సమన్వయ కర్తగా వైసీపీ అధిష్టాన వర్గం నియమించింది. కురుబ సామాజిక వర్గానికి చెందిన న్యాయవాది వైసీపీ జిల్లా అధ్యక్షులు శంకర్‌నారాయణను పెనుకొండ ప్రాంతం నుంచి అనంతపురం పార్లమెంట్‌కు మార్చడం ప్రయోగాత్మకంగా నిర్ణయం తీసుకోవడం చర్చనీయాంశంగా మారింది. అనంతపురం పార్లమెంట్‌లో వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన కాలవ శ్రీనివాసులు ఎంపిగా గెలిచిన విషయం తెలిసిందే. ఇప్పుడు రాబోయే ఎన్నికల్లో అనంతపురం పార్లమెంట్ పరిధిలోని కళ్యాణదుర్గం శాసనసభ స్థానానికి వైసీపీ అభ్యర్థిగా అనంతపురం సిట్టింగ్ ఎంపి తలారి రంగయ్యను బరిలో దింపుతున్నారు. వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన రంగయ్య ఇప్పటికే నియోజకవర్గంలో జోరుగా ప్రచారం చేస్తున్నారు. అనంతపురం లోక్ సభ పరిధిలో కళ్యాణదుర్గం సీటును వాల్మీకులకు ఇచ్చినందున కురుబ సామాజిక వర్గానికి కూడా న్యాయం చేయాలన్న ఉద్దేశ్యంతో అనంతపురం లోక్ సభ అభ్యర్థిగా వైసీపీ తరుపున మాలగుండ్ల శంకర్‌నారాయణను బరిలో దింపుతున్నారు. సామాజిక సమీకరణలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వైసీపీ వర్గాలు చెబుతున్నాయి. అనంతపురం ప్రాంతంలో శంకర్‌నారాయణకు బంధుగణం కూడా ఎక్కువగా ఉందని వైసీపీ నాయకులు చెబుతున్నారు. తనకు పెనుకొండ ఎమ్మెల్యే సీటు కావాలని మొదట్లో శంకర్‌నారాయణ పట్టుబట్టినప్పటికీ అధిష్టానం ఒత్తిడి తెచ్చి లోక్ సభ బరిలోకి దించింది.

ఈ నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ కూడా వ్యూహాత్మకంగా అనంతపురంలోక్ సభ సీటును రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరపున కురుబ సామాజిక వర్గానికి చెందిన మాజీ ఎంపి బికె.పార్థసారధిని బరిలో దింపే విషయాన్ని తెలుగుదేశం పార్టీ పరిశీలిస్తున్నట్లు చర్చ నడుస్తోంది. శంకర్‌నారాయణకు ధీటుగా బికె.పార్థసారధి అయితేనే బాగుంటుందని టిడిపి అధిష్టాన వర్గం భావిస్తున్నట్లు తెలుస్తోంది. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి క్రమశిక్షణగల నాయకునిగా బికె.పార్థసారధికి గుర్తింపు ఉంది. జిల్లా పరిషత్ చైర్మన్‌గా, హిందూపురం లోక్ సభ సభ్యునిగా, పెనుకొండ ఎమ్మెల్యేగా టిడిపి పార్టీ తరుపున పని చేసి పార్టీ నాయకులు, కార్యకర్తలతో మంచి సత్సంబందాలు నెలకొపల్పారు. రాబోయే ఎన్నికలు వైసీపీ, టీడీపీ మధ్య నువ్వా నేనా అన్న రీతిలో జరిగే అవకాశం ఉన్నందున వైసీపీకి ధీటుగా ఉద్దండుడైన మాజీ ఎంపి బికె.పార్థసారధిని అనంతపురం నుంచి బరిలోకి దింపితే ఇటు లోక్ సభతోపాటు, మిగతా 2 లో...

## బిసిలకు పెద్ద పీట వేసింది టిడిపినే

**-జగన్‌పాలనలో అన్ని వర్గాలకు తీవ్ర నష్టం -మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి**



బైక్ ర్యాలీలో వెళుతున్న మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

**పుట్టపర్తిటౌన్, జనవరి 20, ప్రభాతవార్త**

బిసిలకు తెలుగుదేశం పార్టీ హయాంలోనే పెద్ద పీట వేయడం జరిగిందని, వారికి రాజకీయ ప్రాధాన్యత కల్పించడం జరిగిందని అయితే వైసిపి అధికారంలోకి వచ్చిరప్పటి నుండి బిసిలతో పాటు అన్ని వర్గాల ప్రజలకు రక్షణ కరువైందని మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం జయహో బిసి పేరుతో బైక్‌ర్యాలీని స్థానిక హనుమాన్ కూడలి నుండి పుట్టపర్తి మండలంలోని వెంగళమ్మచెరువు, చెర్లోపల్లి, బొంతలపల్లి, మీదుగా గంగిరెడ్డిపల్లి, పెడపల్లి, కొట్లపల్లి, నిడుమామిడి, జగరాజుపల్లి, కప్పల బండ, మామిళ్ళకుంట క్రాస్, ప్రశాంతి గ్రామ్ మీదుగా పుట్టపర్తి వరకు కొనసాగింది. అనంతరం టిడిపి కార్యాలయం ముందు జరిగిన సభలో పల్లెతో పాటు టిడిపి మాజీఎంపి నిమ్మల కిష్టప్ప, మాజీఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి అంబిక లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 193 చెరువులకు నీళ్ళు అందిస్తామని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి మరోసారి ప్రజలను మోసం చేయడానికి పాదయాత్ర చేపట్టారని విమర్శించారు. అయితే ఈ బూటకపు పాదయాత్రను ప్రజలు ఎవరూ నమ్మరన్నారు. రాష్ట్రంలో వైసిపి పాలనలో ప్రజలు విసిగిపోయారని, వారి అరాచకాలకు, దౌర్జన్యాలకు చంద్రగీతం పాడే రోజులు దగ్గరలో ఉన్నాయన్నారు. బిసిలకు కార్పోరేషన్‌లు ఏర్పాటు చేసి వాటికి ఛైర్మన్‌లను నియమించారని, అయితే ఒక్కపైసా కూడా ఇవ్వకుండా బిసిలను మోసం చేశారన్నారు. బిసిలకు పెద్ద పీట వేసింది తెలుగుదేశం పార్టీయేనని, రాజకీయ చైతన్యం తీసుకువచ్చిన ఘనత ఎన్‌టిఆర్‌కే దక్కుతుందన్నారు. దానిని అమలు చేసిన చంద్రబాబు బిసిలకు న్యాయం చేశారన్నారు. ప్రస్తుత ప్రభుత్వం బిసిల నాయకులపై అక్రమ కేసులు బనాయించి జైల్లో పెట్టి వేధిస్తున్నదని వారు విమర్శించారు. బిసిల ద్రోహిగా ముఖ్యమంత్రిజగన్ చరిత్రలో నిలిచిపోతారాన్నరు. టిడిపి అధికారంలోకి రాగానే వెంటనే బిసిలకు రక్షణ చట్టం తీసుకువచ్చే ధైర్యం ఒక్క చంద్రబాబుకే సాధ్యమన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 25 యేళ్ళుగా 34 శాతం బిసిలకు ఉన్న రిజర్వేషన్‌లు జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక 10 శాతం కోత విధించి బిసిలకు వెన్నుపోటు పొడిచారని, రాజ్యాంగ పరంగా సుమారు 16,800 మందికి రావాల్సిన బిసి పదవులను రద్దు చేశారన్నారు. ఈ ఐదేళ్ళ పాలనలో బిసి ఎస్‌సి, ఎస్‌టి, బ్యాక్ లాక్ పోస్టులు ఒక్కటి కూడా భర్తీ చేయలేదన్నారు. రాష్ట్రంలో సుమారు 14 లక్షల ఎకరాల అసైన్‌మెంట్ భూములనుకబ్జా చేసిన చరిత్ర వైసిపి ప్రభుత్వానికే దక్కుతుందని, 2018లో నియోజకవర్గంలో 193 చెరువులకు నీరు అందించే విధంగా డిటేయిల్ ప్రోజెక్టుక రిపోర్టు కకోసం రూ.3.60 కోట్ల నిధులు మంజూరు చేశామన్నారు. అయితే ఇప్పుడు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి తానే డిపిఆర్ తయారు చేశానని గొప్పలు చెప్పుకుంటూ పాదయాత్ర చేపట్టడం సిగ్గుచేటన్నారు. 2024లో టిడిపిజెండా ఎగరవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు కుంటిమద్ది రంగయ్య, పత్తి చంద్రశేఖర్, మహమ్మద్ రఫీ, సామకోటిది ఆదినారాయణ, బ్రాహ్మణపల్లి రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పల్లె రఘునాథ్ రెడ్డి

## పారదర్శకంగా ఓటర్ల జాబితా సిద్ధం చేయాలి

**అనంతపురం కలెక్టరేట్, జనవరి 20 ప్రభాతవార్త**

ఫిర్యాదులు పారదర్శకంగా పరిశీలించాలని, ఎలాంటి తప్పులు లేకుండా ఆరోగ్యకరమైన ఓటర్ల జాబితా సిద్ధం చేయాలని ఎలక్షన్ రోల్ అబ్జర్వర్ డి.మురళీధర్‌రెడ్డి ఆదేశించారు. అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం 2024లో భాగంగా వివిధ అంశాలపై ఈఆర్‌ఒలతో శనివారం మూడవ విడత జిల్లాకు విచ్చేసిన ఎలక్షన్ రోల్ అబ్జర్వర్ డి.మురళీధర్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, డిఆర్‌ఒ గాయత్రీదేవి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఎలక్టోరల్ పాపులేషన్ రేషియో, జెండర్ రేషియో గురించి ఆరా తీశారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు అందించినన ఫిర్యాదులు పరిష్కరించారా, ఫిర్యాదులను విచారణ చేసి నిజమైనవని తేలితే తుది ఓటర్ల జాబితాలో తొలగించారా లేదా తదితర అంశాలపై ఆరా తీశారు. క్లయిమ్స్ పరిష్కారానికి సంబంధించిన రిపోర్ట్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎలక్షన్ రోల్ అబ్జర్వర్ మాట్లాడుతూ క్లయిమ్స్‌ను పరిష్కరించే క్రమంలో అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. అవసరమైన ఫిర్యాదులకు తావివ్వకుండా గతేడాది డిసెంబర్ 9వతేదీ వరకు వచ్చిన క్లైములు, డిసెంబర్ 10వతేదీ నుండి వచ్చిన ఫిర్యాదులను పారదర్శకంగా పరిశీలించాలన్నారు. ఎన్నికల కమీషన్ ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం ఓటర్ల తుది జాబితాను ఈ నెల 22వతేదీన బూత్‌స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రచురణ జరగాలన్నారు. అదేరోజు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించి రెండు సెట్ల ఓటర్ల జాబితాను అందచేయాలని ఆదేశించారు. ప్రతి అంశంపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు సమాచారం అందచేయాలన్నారు. ఓటర్లకు ఇబ్బంది కాకుండా ఒకే లోకేషన్‌లో నాలుగుకు మించి పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయరాదని, ఇందుకు సంబంధించి సమగ్రైన నివేదికను తయారు చేయాలన్నారు. ఈ సందర్భంగా ఫిబ్రవరి 25వతేదీన నిర్వహించే జాతీయ ఓటర్ల దినోత్సవంపై ఆరా తీశారు. ఈ సమావేశంలో ఆర్డీఓలు గ్రంధి వెంకటేష్, రాణిసుష్మిత, ఈఆర్‌ఒలు సుధారాణి, వెంకటేశ్వర్లు, వరప్రసాద్, కరుణకుమారి, వెంకటనారాయణమ్మ, ఎన్నికల సెల్ సూపరింటెండెంట్ భాస్కర్, సీనియర్ అసిస్టెంట్ శామ్యూల్, తదితరులు పాల్గొన్నారు.




కార్యక్రమంలో పాల్గొన్న ఎలక్షన్ రోల్ అబ్జర్వర్ డి.మురళీధర్‌రెడ్డి

03ATP19_03ATP19.qxd 20-01-2024 PM 11:33 Page 1



## మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి స్వాగతం పలికిన ఆలూరు సాంబశివారెడ్డి, వీరాంజినేయులు



మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి పూల బొకేను అందిస్తున్న వీరాంజినేయులు

**శింగనమల, జనవరి 20 ప్రభాతవార్త**

జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఈ నెల 23వ తేదిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉరవకొండ పర్యటన సందర్భంగా శనివారం ఏర్పాట్ల పరిశీలన కోసం జిల్లాకు రావడంతో ఆయనను మరూరు టోల్‌గేట్ వద్ద రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జ్ వీరాంజినేయులు కలిసి పూల బొకేను అందించి స్వాగతం పలికారు.

## కబ్జాలపై నిగ్గు తేల్చకపోతే దీక్షలు చేస్తాం

### - విహెచ్‌పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న



మాట్లాడుతున్న పెద్దన్న

**కూడేరు, జనవరి 20 ప్రభాతవార్త**

ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండలం కమ్మూరు రెవెన్యూ విలేజ్ సర్వే నెంబర్ 555లో గల భూమి హైవేకి ఆనుకొని ఉన్నందున ఆ భూమి తనదంటే తమది అంటూ కొంత మంది భూ కబ్జాదారులు రియల్ ఎస్టేట్ బ్రోకర్లు చాలా మంది ఆ భూమిని కబ్జా చేసేందుకు పోటీ పడుతున్నారని వారికి రెవెన్యూ వారు సహకారం అందిస్తున్నారని అటువంటి వారిపైన కఠినమైన చర్యలు తీసుకుని వెంటనే ఆ భూమిని ప్రభుత ం స్వాధీనం చేసుకోవాలని కబ్జా దారులకు సహకరిస్తున్న రెవెన్యూ అధికారులను సస్పెండ్ చేయాలని 555 సర్వే నెంబర్ గల భూమిని విద్యార్థిని విద్యార్థులకు భవిష్యత్తులో ఉపయోగపడే విధంగా ఆట స్థలంగానే ఉంచాలని ప్రభుత్వ అధికారులను ప్రభుత్వాన్ని విహెచ్‌పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న డిమాండ్ చేశారు. మండలంలో గతం నుంచి నేటి వరకు ప్రభుత్వపు బూములు కబ్జాలకు గురవుతున్నాయని కబ్జాదారులకు బ్రోకర్లకు మండల రెవెన్యూ అధికారులు సహకారం అందిస్తున్నారని బయటకు తెలిస్తే ఆ అధికారులపై స్థాయి అధికారులు కంటితుడుపు చర్యలు తీసుకొని వదిలేయడం వల్లనే మండలంలో భూ కబ్జాలు అక్రమాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని తక్షణమే రెవెన్యూ అధికారులు హస్తము ఉన్నట్లు పూర్తి స్థాయిలో తెలిసిన వెంటనే వారిని ఉద్యోగం నుంచి త ఒలగించాలని భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరక్కుండ చూడా లని అనంతపురం జిల్లా కలెక్టర్‌ని జిల్లా రెవెన్యూ అధికారిని రెవెన్యూ డివిజనల్ అధికారిని ఆయన కోరారు. అలా జరగని పక్షంలో మండలంలో బూ కబ్జాలు రెవెన్యూలో జరుగుతున్న అక్రమాలు వీటన్నింటిపై మేమే తేల్చే విధంగా అంబేద్కర్ విగ్రహం ముందు నిరాహార దీక్షలు నిర్వహిస్తామన్నారు.

## సామాజిక సాహితీ ఉద్యమకారుడు జూపల్లి ప్రేమచంద్

### - డా.పి.రమేష్‌నారాయణ రచించిన జూపల్లి ప్రేంచంద్ పుస్తకావిష్కరణ



డా.పి.రమేష్‌నారాయణ రచించిన జూపల్లి ప్రేంచంద్ పుస్తకావిష్కరణ దృశ్యం

**అనంతపురం, జనవరి 20 ప్రభాతవార్త బ్యూరో**

బహుజనోద్ధరణ కోసం పోరాడిన సామాజిక సాహిత్య ఉద్యమకారుడు జూపల్లి ప్రేమ్‌చంద్ అని డాక్టర్ పి.రమేష్ నారాయణ అభివర్ణించారు. సాహిత్య భారతి ఆధ్వర్యంలో నగరంలోని సంస్థ కార్యాలయంలో ఇటీవల మరణించిన ప్రఖ్యాత రచయిత డాక్టర్ జూపల్లి ప్రేమ్‌చంద్ జీవిత విశేషాలతో డా.పి.రమేష్‌నారాయణ రచించిన పుస్తకాన్ని అనంతపురం పత్రిక సంపాదకులు తోట నాగరాజు చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గ్రంథకర్త డాక్టర్ పతికి రమేష్ నారాయణ మాట్లాడుతూ.. రాయలసీమలో నెలకొన్న కరువు, పేదరికం, సామాజిక దురాచారాలపై ఒకవైపు తన రచనలతో ప్రజల్లో చైతన్యం కలిగిస్తూనే, మరోవైపు ప్రత్యేక ఉద్యమాలు చేసి పోరాడిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ప్రేమచంద జీవితం, సాహిత్యం, సామాజిక రాజకీయ పయనం గురించి నేటి తరానికి తెలియేయాలనే తపనతో ఈ పుస్తకాన్ని ప్రచురించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాహితీభారతి వ్యవస్థాపక అధ్యక్షులు గుంటి మురళీకృష్ణ, డాక్టర్ ఉమర్ అలీషా, సాహిత్య సమితి అధ్యక్షులు షేక్ రియాజుద్దీన్, మా పటేలా సాయంకాలం దినపత్రిక సంపాదకులు గాజుల నాగభూషణ, సామాజిక సేవ కార్యకర్త కె.పి.రాజు, జర్నలిస్టు శ్రీకాంత్ తదితరులు డాక్టర్ జూపల్లి ప్రేమ్‌చంద్ రచనల వైవిష్టంపై ఆప్తవాఖ్యాలు పలికారు.

## నేరుగా పిఆర్‌సి ప్రకటించండి



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**అనంతపురం న్యూటౌన్, జనవరి 20 ప్రభాతవార్త**

అనంతపురం జిల్లా ఫోర్టో శాఖ నూతన సంవత్సర క్యాలెండర్‌ను స్తానిక ఉపాధ్యాయ భవన్‌లో జిల్లా ఛైర్మన్, సెక్రెటరీ జనరల్ లక్ష్మినారాయణ, వెంకటనారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఫోర్టో రాష్ట్ర చైర్మన్ కరణం హరికృష్ణ, రాష్టట ముఖ్య సలహాదారులు గాండ్ల పర్తి శివానందరెడ్డి మాట్లాడుతూ.. 12వ పిఆర్‌సిని ఎటువంటి కమిటీలతో నిమిత్తం లేకుండా వెంటనే ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న కరువు భత్యం బకాయిలను విడుదల చేయాలని కోరారు. అనాదిగా పరిష్కారం కానీ మున్సిపల్ ఉపాధ్యాయుల సర్వీస్ రూల్స్‌ను వెంటనే ప్రకటించాలని కోరారు. కెజిబివిల ఉపాధ్యాయులకు ఎంటిఎస్ వెంటనే అమలు చేయాలని ఆదర్శ పాఠశాలలల ఉపాధ్యాయులకు 010 ద్వారా జీతాలు చెల్లింపుకు వెంటనే చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ ర్రిస్వామి, జిల్లా ఫోర్టో నాయకులు ఆదిశేషయ్య, వేణుగోపాల్, వెంకటేష్, శివమూర్తి, లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

## 12 మద్యం బాటిళ్లు స్వాధీనం

**యల్లనూరు, జనవరి 20 ప్రభాతవార్త**

మండలంలోని బుక్కాపురం గ్రామానికి చెందిన వీరలక్ష్మమ్మ అనే మహిళను శనివారం అదుపులోకి తీసుకుని ఆమె వద్ద నుండి 12 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ ధరణిబాబు తెలిపారు. అదేవిధంగా యల్లనూరు గ్రామశివారులో పేకాట ఆడుతున్న 5 మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 2460 రూపాయలను స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## నానీల నాగేంద్రకు గిడుగు సాహితీ పురస్కారం

**అనంతపురం, జనవరి 20 ప్రభాతవార్త బ్యూరో**



డాక్టర్ నాగేంద్ర

యువ కవి డాక్టర్ నానీల నాగేంద్రకు గిడుగు జాతీయ సాహితీ పురస్కారం ఈ నెల 22వ తేదిన హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో అందజేస్తున్నట్లు గిడుగు రామ్మూర్తి పంతులు ఫౌండేషన్ నిర్వాహకులు కళారత్న బిక్కి కృష్ణం ఒక ప్రకటనలో తెలిపారు. డాక్టర్ నానీల నాగేంద్ర ఒక సాధారణ మధ్య తరగతి కుటుంబంలో పుట్టపర్తి మండలంలోని పెడపల్లి గ్రామంలో ఈరమ్మ, చిన్న గరుడప్ప దంపతులకు జన్మించాడు. ప్రస్తుతం శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం తెలుగు శాఖలో అకాడమిక్ కన్సల్టెంట్‌గా పని చేస్తున్నారు. నాగేంద్ర ఈ నెల తొమ్మిదవ తేది కూడా ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం నుంచి తెలుగు భాష సేవా ప్రతిభా పురస్కారం కూడా అందుకున్నాడు. గిడుగు జాతీయ సాహితీ పురస్కారం లభించడం పట్ల ఆచార్య రాచపాళెం చంద్రశేఖర్‌రెడ్డి, ఆచార్య జి.బాలసుబ్రహ్మణ్యం, డాక్టర్ శాంతి నారాయణ, యాములపల్లి నర్సిరెడ్డి, పూజారి ఈరన్న, కె.హరీష్‌కుమార్ తదితరులు అభినందించారు.

## ప్రశాంతంగా నవోదయ ప్రవేశ పరీక్ష



పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న ఏసి గోవిందనాయక్

**అనంతపురం న్యూటౌన్, జనవరి 20 ప్రభాతవార్త**

ఉమ్మడి అనంతపురం జిల్లాలో నవోదయ విద్యాలయ ఆరో తరగతి ప్రవేశ పరీక్ష శనివారము ప్రశాంతంగా జరిగింది. ఉదయం 11:30 గంటల నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు 34 పరీక్ష కేంద్రాల్లో జరిగిన ప్రవేశ పరీక్షకు 8857 మంది విద్యార్థులకుగాను 4871 మంది విద్యార్థులు హాజరయ్యారని డిఈఓ వి.నాగరాజు, ప్రభుత్వ పరీక్షలు సహాయ కమిషనర్ హెచ్.గోవిందనాయక్ తెలిపారు. ఈ పరీక్ష కేంద్రాలను డిఇఓ, ఏసితోపాటు అనంతపురం డిప్యూటీ డీఈఓ బి.శ్రీనివాసరావు తనిఖీ చేశారు.

## నాటుసారాపై పోలీసుల మెరుపు దాడులు

### - ముగ్గురి అరెస్టు 30 లీటర్ల నాటుసారా, 20 మద్యం సీసాలు, ద్విచక్ర వాహనం స్వాధీనం



నాటు సారాయి, మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్న కూడేరు ఎస్ఐ

**కూడేరు, జనవరి 20 ప్రభాతవార్త**

స్థానిక మండల కేంద్రం సమీపంలోని మరుట్ల, ఉదిరిపికొండ గ్రామాల్లో జిల్లా ఎస్పీ కెకెఎన్ అన్బురాజన్ ఆదేశాల మేరకు డిఎస్పీ నర్సింగప్ప, సిఐ ప్రవీణ్‌కుమార్ తెలిపిన సమాచారం మ ఏరకు కూడేరు ఎస్ఐ సత్యనారాయణ ఆధ్వర్యంలో కూడేరు పోలీసులు మరుట్ల-2, ఉదిరిపి కొండ గ్రామాలలో దాడులు నిర్వహించారు. మరుట్ల-2 గ్రామంలో 30 లీటర్ల నాటుసారా, ద్విచక్ర వాహనం అలాగే ఉదిరిపికొండ గ్రామంలో 20 మద్యం సీసాలు (180 ఎంఎల్) స్వాధీనం చేసుకున్నారు. ముగ్గుర్ని వేర్వేరుగా అరెస్టు చేసి రెండు కేసులు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ వెంకటేషులు, నరసింహరాజు, ప్రసాద్, నాగేంద్ర తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ రామ అక్షింతలు ఇంటింటికి పంపిణీ



ఇంటింటికి శ్రీ రామ అక్షింతులు పంపిణీ

**ఆత్మకూరు జనవరి 20 ప్రభాతవార్త**

పి.యాలేరు గ్రామంలో మాజీ సర్పంచ్ సావిత్రమ్మ.ఫణిరెడ్డి, భజన భక్తుల ఆధ్వర్యంలో శనివారం అయోధ్య శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు ద్వారా వేద పండితులతో పూజింపబడిన శ్రీ రాముల వారి అక్షింతలను గ్రామంలో భక్తి సంకీర్తనలు నిర్వహించుంటూ స్థానిక దేవస్థానంలోకి తీసుకు వెళ్లి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫణిరెడ్డి మాట్లాడుతూ హిందువుల చిరకాల స్వప్నం రామ జన్మభూమి అయోధ్యలో రాముని ఆలయం ప్రారంభోత్సవం కావడం ఎన్నో జన్మల అదృష్టమన్నారు. ఈ నెల 22న ప్రతిష్ఠాపన కార్యక్రమం సందర్భంగా ప్రతి ఒక్కరూ తమ తమ ఇంటిలో ఐదు దీపాలు వెలిగించాలని సూచించారు. అనంతరం గ్రామంలోని ఇంటింటికి గ్రామ ప్రజలు భక్తి గీతాలు పాడుతూ వెళ్లి అక్షింతలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, భజన బృందం పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి వైఎస్ఆర్ భీమా ఆర్థిక సహాయం



మృతుని బార్యకు ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్న సర్పంచ్ బెల్లాల ప్రమీలమ్మ.

**పామిడి, జనవరి 20 ప్రభాతవార్త**

మండల పరిదిలోని నీలూరు గ్రామానికి చెందిన సుంకన్న ఆకస్మిక మృతి కారణంగా గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి ఆదేశాల మేరకు శనివారం మృతుని బార్య ఉమామహేశ్వరికి వైఎస్ఆర్ భీమా పథకం తక్షణ సహాయం కింద రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని సర్పంచ్ బెల్లాల ప్రమీలమ్మ, వైసీపీ కిసాన్‌సెల్ జిల్లా సంయుక్త కార్యదర్శి బెల్లాల రమణారెడ్డి అందజేశారు. వైఎస్ఆర్ భీమా పథకంలో సభ్యులు కావటంతో మృతుని కుటుంబానికి తక్షణ సహాయం కింద రూ.10 వేలను అందించటం జరిగిందని త్వరలోనే ప్రభుత్వం నుండి రూ.90 వేల ఆర్థిక సహాయం నామిని అయిన మృతుని బార్య ఉమామహేశ్వరి బ్యాంకు ఖాతాలో జమ అవుతుందని తెలియజేశారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ వైఎస్ఆర్ భీమా పథకంలో ఇన్సూరెన్స్ చెల్లించటం ద్వార ఎలాంటి ప్రమాదం జరిగినా ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం వస్తుందన్నారు. సుంకన్న భీమా ఇన్సూరెన్స్‌ను చెల్లించటం ద్వార ఆయన కుటుంబానికి ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం అందుతుందని వెల్లడించారు ఈకార్యక్రమంలో సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ షాను, వార్డు వాలంటరీ సునీల్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ త్రోబాల్ పోటీలకు జట్టు ఎంపిక



త్రోబాల్‌ను ఆడుతున్న క్రీడాకారుల

**రాప్తాడు, జనవరి 20 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని శనివారం పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడ మైదానంలో సీనియర్ త్రో బాల్ పురుషుల మహిళల జిల్లా జట్ల ఎంపికలు జిల్లా త్రో బాల్ అసోషియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు అసోషియేషన్ కార్యదర్శి రవికుమార్, పిడిలు ఎన్.కేశవమూర్తి, రాజశేఖర్‌రెడ్డి, బి.ప్రభాకర్ తెలియజేశారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి దాదాపు 100 మంది క్రీడాకారులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ముక్కోటి అంబికా సేవా ట్రస్టు వ్యవస్థాపకులు దంపెట్ల శివ హాజరై క్రీడాకారులను ఆశీర్వదించారు. ఇక్కడ ఎంపికైన క్రీడాకారులు ఈనెల 27 నుంచి బత్తలపల్లిలో జరగబోయే కీ.శే.పవన్‌కుమార్‌రెడ్డి మెమోరియల్ రాష్ట్ర స్థాయి సీనియర్ త్రో బాల్ (పురుషుల, మహిళల) క్రీడా పోటీలలో పాల్గొంటారని వారు తెలియజేశారు. ఇందులో రాప్తాడు ఉన్నత పాఠశాల విద్యార్థులు నరసింహా, అంజలి, నవ్య, హేమలత, భవిత, పవిత్ర, ఇందు, పూజనందిని ఎంపికయ్యారని వారు తెలియజేశారు. పాల్గొన్న క్రీడాకారులందరికీ సీనియర్ ఖోఖో క్రీడాకారుడు ఆదినారాయణ భోజన సదుపాయం అందించారు. ఈ కార్యక్రమంలో త్రో బాల్ సంఘా సభ్యులు శివ, శివకుమార్, రాజు, నాగేష్, చైతు, తరుత్ మొదలగు వారు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ ఉద్యోగుల రాస్తారోకో



నడిరోడ్డుపై కూర్చుని రాస్తారోకో చేస్తున్న అంగన్‌వాడీ ఉద్యోగులు

**శింగనమల, జనవరి 20 ప్రభాతవార్త**

తమ సమస్యలను పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో అంగన్‌వాడీ ఉద్యోగులు శనివారం మండల కేంద్రంలోని తహశీల్దారు కార్యాలయం ఎదుట నడి రోడ్డుపై కూర్చుని రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా డిసెంబర్ 12వ తేది నుంచి తాము నిరవది కంగా సమ్మె నిర్వహిస్తున్నా ప్రభుత్వం పట్టించు కోలేదని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే దిగి వచ్చి తమ సమస్యలను పరిష్కరించాలని కనీస వేతనం 26వేలు, అంగన్‌వాడీ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి భాస్కర్, సుంకన్న, ప్రాజెక్టు లీడర్ రమణమ్మ, మండల అధ్యక్షురాలు భారతి, ప్రమీళ, శ్రీనివాసులు, రత్నమ్మ, రాజేశ్వరి, రాధిక, సుగుణ, కాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సదస్సును విజయవంతం చేయండి



కరపత్రాలను విడుదల చేస్తున్న దృశ్యం

**శింగనమల, జనవరి 20 ప్రభాతవార్త**

ఈ నెల 25న జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో జరిగే మహిళా సదస్సు ను జయప్రదం చేయాలని మహిళా అధ్యక్షురాలు స్వతంత్ర్య కుమారి పిలుపునిచ్చారు. శనివారం మండల పరిధిలోని తరిమెల గ్రామంలో ఆమె మహిళా సదస్సు కర పత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు విహెచ్‌పి మహిళా అధ్యక్షురాలు జయమ్మ, హుస్సేన్‌బి, జానకి రామయ్య, గౌతమి, రమణమ్మ, లక్ష్మిదేవి, పద్మావతి, సుశీల, పెద్దన్న, ఎరిస్వామి, రామాంజినేయులు, శ్రీరాములు, శీన పాల్గొన్నారు.

## కందుకూరు పంచాయితీ అభివృద్ధే మా లక్ష్యం




**అనంతపురం రూరల్,జనవరి20ప్రభాతవార్త**

అనంత రూరల్ మండలం రుద్రంపేట పంచాయితీ అభివృద్ధి బాటలో నడిపించాలని అనంత అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి గ్రామ సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణనాయక్, పంచాయితీ కార్యదర్శి హిదయతుల్లాలకు ఆదేశించడంతో వారు పంచాయితీలో జోరుగా అభివృద్ధి పనులను నిర్వహితున్నారు. ఈ సందర్భంగా కార్యదర్శి హిదయతుల్లా మాట్లాడుతూ పంచాయితీలోని ప్రతి వీధిలో సిసి రోడ్లు, డ్రైనేజీ కాలువలు, తాగునీటి పైపులైన్‌లు ఏర్పాటు చేయాలని అనంత అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఆదేశించడంతో ఆయన ఆదేశాల మేరకు పంచాయితీలో సర్పంచ్, ఎంపిటిసిలు లక్షలాధిరూపాయాల నిధులతో డ్రైనేజీ కాలువలు, సిసిరోడ్లు, తాగునీటి పైపులైన్‌లు వేయిస్తుండంతో ఆ పనులను పరిశీలించడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే సహాయ సహకారాలతో పంచాయితీలో కోట్ల రూపాయాలతో అభివృద్ధి పనులు చేపటడం జరిగిందని పంచాయితీలోని సమస్యలు ప్రజలు సర్పంచ్‌కుగాని, నాకుగాని తెలియజేస్తే వాటిని వెంటనే ఎమ్మెల్యే దృష్టికి తీసుకపోయి ఆ సమస్యలను ఎమ్మెల్యే సహకారంతో పరిష్కరించడం జరుగుతుందన్నారు. గ్రామంలోని ప్రజలకు అవసరమైన మౌళిక సదుపాయాలైన తాగునీరు, వీదిలైట్లు, సిసి రోడ్లు, డ్రైనేజీ కాలువలు ఎమ్మెల్యే సహకారంతో సర్పంచ్, ఎంపిటిసిలు, వేయించి ప్రజలకు ఎటువంటి సమస్యలు లేకుండా చేయడంజరుగుతుందన్నారు. సర్పంచ్, ఎంపిటిసిలు చేపడుతున్న పనులను కార్యదర్శిగా నేను దగ్గర నుండి పరిశీలించడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే ఆదేశించిన ప్రతి పనిని సకాలంలో పరిష్కరించడం జరుగుతుందని కార్యదర్శి హిదయతుల్లా తెలిపారు.

## వైసీపీ జిమ్మిక్కులు ఇక సాగవ్ భవిష్యత్తు జనసేన టిడిపి కూటమిదే

### - జనసేనపార్టీ మండల అధ్యక్షులు ధనుంజయ



జనసేనపార్టీ, టిడిపి కూటమిని గెలిపించాలని అభ్యరిస్తున్న ధనుంజయ

**పామిడి, జనవరి 20 ప్రభాతవార్త**

వైసీపీ జిమ్మిక్కులు ఇక సాగవని ప్రజలు మార్పు కోరుకుంటున్నారని భవిష్యత్తు జనసేనపార్టీ టిడిపిదే అని జనసేనపార్టీ మండల అధ్యక్షులు ధనుంజయ పేర్కొన్నారు. గ్రామపంచాయతీ పరదిలోని 6,7వ వార్డుల్లో శనివారం జనసేనపార్టీ, టిడిపి శ్రేణులు బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా జనసేనపార్టీ మండల అధ్యక్షులు ధనుంజయ మాట్లాడుతూ జగనో మ్హన్‌రెడ్డి ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను అస్థవ్యస్థంగా మార్చివేయటం ద్వార రాష్టం అప్పుల ఊభిలో కూరుకుపోయి అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా తయారై ప్రజలు జీవించే హక్కులను కోల్పోతున్నారన్నారు. జనసేనపార్టీ, టిడిపి ప్రభుత్వం ఏర్పాటు కావటం ద్వారనే రాష్టం అభివృద్ధి సాధించి అన్నివర్గాల న్యాయం జరుగుతుందని అందువల్ల జనసేనపార్టీ, టిడిపి కూటమిని గెలిపంచాలని ప్రజలను కోరారు. ఈకార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు జింకల రామకృష్ణ, వడ్డే శివ, నాయకులు మోదిన్, యుగంధర్, మస్తాన్, మాధవ, శివారెడ్డి, సూరి, జనసేనపార్టీ నాయకులు షేక్షావలి, బాస్కర్‌గౌడ్, అశోక్, అప్జల్ తదితరులు పాల్గొన్నారు.

**In the Court of the Prl. Senior Civil Judge, ANANTAPURAMU**
**O.S.No: 18/2023**

**Between :**
Kongara Anjinamma and others ...Plaintiffs
and
Yalavarthi Rathnamma and others ...Defendants

**Notice to Defendant No: 7**

D7: Kongara Ravindra, S/o Late K.L.Narayana Chowdary, R/at Gubanapalli Village, Kalyanadurgam Mandal, Anantapur Dist.

పై నెంబరు కేసులో 7వ ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తము 29/01/2024వ తేదీ ఉదయం 10.30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గాని లేక వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై ఏమైనా ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)

**V.Ravisankar Reddy, Advocate**
**Anantapuramu, Cell : 9440557277**

## అంబేద్కర్ ఆలోచనలను అమలుకు శ్రీకారం చుట్టాలి

### - సీఎం జగన్‌కు ఉద్యమకారుడు దాసరి ఆదినారాయణ లేఖ

**అనంతపురం, జనవరి 19 ప్రభాతవార్త బ్యూరో**

ప్రపంచ మేధావి అంబేద్కర్ విగ్రహాన్ని ఆంధ్ర రాష్ట్రంలో ఈ నెల 19వ తేదిన ఆవిష్కరించడం సంతోషం. దళిత బహుజన మైనార్టీ ప్రజలకు గొప్ప పండగనే చెప్పవచ్చు అని సామాజిక న్యాయ ఉద్యమ వేదిక రాష్ట్ర కన్వీనర్ దాసరి ఆదినారాయణ సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి ప్రత్యేకంగా రాసిన లేఖలో అంబేద్కర్ విగ్రహం పెట్టడం వరకే కాకుండా ఆయన ఆలోచనలను అమలు చేసినప్పుడే సార్థకత ఉంటుందని ఆయన సీఎంకు రాసిన లేఖలో వివరాలు ఇలా ఉ న్నాయి.. వర్ణ వివక్షతల అసమ సమాజ నిరూర్మలనకు, బానిస బతుకుల విముక్తికి, స్త్రీ స్వేచ్ఛకు సామాజిక సాంస్కృతిక ఆర్థిక రాజకీయ హక్కుల సాధనకు, అంబేద్కర్ ఆలోచనలో విముక్తి మ ఆర్గం అని నమ్మి ప్రజలు అంబేద్కర్‌ని దేవుడుగా కొలుస్తున్న మాట నిజం. ముమ్మాటికీ నిజం. విగ్రహాలలోనే వారిని దేవునిగా కొలుచుకోవడం వల్లనే భారతదేశంలో మరే వ్యక్తికి లేనన్ని విగ్రహాలు డాక్టర్ బిఆర్.అంబేద్కర్‌కి మాత్రమే ప్రజలు స్వచ్ఛందంగా కట్టుకున్నారు. సామాజిక న్యాయం కోసం నిజమైన చైతన్యాన్ని ప్రజల్లో రగిల్చిన వాడు, భారతదేశంలోని అనేక రుగ్మతలకు, వివక్షతలకు, కుల మత వైషమ్యాలకు సరైన విముక్తి మ ఆర్గదర్శనం చేసిన ఏకైక వ్యక్తి అంబేద్కర్ అనడం సత్య దూరం కాదు. అయితే ఈ విషయాన్ని ప్రభుత్వాలు నమ్ముతున్నాయా..? నమ్మితే వారి ఆలోచనలను ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నాలు ఏమైనా ప్రభుత్వాలు చేస్తున్నాయా..? విగ్రహాలు పెట్టడం అనేది ప్రజలపై ప్రేమనా లేక అంబేద్కర్‌పై గౌరవమా లేక ఓట్ల రాజకీయమా అనే అంశం ముందుకు వస్తుంది. నిజంగా దళిత బహుజన మైనార్టీ ప్రజలపై లేదా అంబేద్కర్ ఆలోచన విధానంపై ప్రేమ ఉంటే ఒక్క విగ్రహ ఆవిష్కరణలతోనే ప్రభుత్వ కార్యక్రమాలు అంబేద్కర్ ఇజం వైపు ప్రేమగా పయనిస్తున్నాయని చెప్పడానికి దళిత బహుజనుల అభివృద్ధికి, సంక్షేమానికి కృషి చేస్తున్నాయని చెప్పడానికి లేదు.

కానీ అనేక భావజాలాలతో అగ్రవర్ణ ఆధిక్య స్వభావం కలిగిన విజయవాడ నడిబొడ్డున ప్రపంచంలోనే అతి పెద్దదైన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని నిర్మించటం ఇప్పటి ప్రభుత్వ సాహసోపేతమైన చర్యను తప్పక అభినందించి తీరాల్సిందే. అయితే ఈ కార్యక్రమం అక్కడి వరకే పరిమితం అయితే ఉపయోగం లేదు. ముఖ్యంగా అంబేద్కర్ రాసిన రచనలను మరి ముఖ్యంగా వారి వాల్యూస్‌ను పూర్తిగా అనువాదం చేయించి తెలుగు ప్రజలకు మరి ముఖ్యంగా దళిత బహుజన మైనార్టీలకు అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వమే వారు రచనలన్నింటినీ సంపూర్తిగా ముద్రించవలసిన అవసరం ఎంతైనా ఉంది. అది చేయకుండా విగ్రహావిష్కరణ మాత్రమే చేయటం వల్ల ఉపయోగం లేదు. అలానే ప్రపంచంలోనే గొప్పదైన ఇటువంటి బృహత్తర కార్యక్రమాలలో కొన్ని విశేషమైన సందర్భాలను కూడా ప్రభుత్వం గుర్తించవలసి ఉంది. అంబేద్కర్ ఐడియాలజీతో సమసమాజ స్థాపన కోసం, సామాజిక న్యాయం కోసం తమ జీవితాల్ని త్యాగం చేసిన అంబేద్కర్ ఆలోచన విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి సాహిత్య సాంస్కృతిక రంగాల్లో విశేష కృషి చేసిన అంబేద్కరిస్టులను, విశిష్ట సాహిత్య సాంస్కృతిక యోధులను కొందరిని ఇటువంటి మహత్తర కార్యక్రమాలలో ప్రపంచ మేధావి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ పురస్కారంతో ఒక్కొక్కరికి 25 లక్షలు చొప్పున నగదు పురస్కారంతో సన్మానించుకోవటం సముచితమని గుర్తించాలి. మన రాష్టంలో అంబేద్కరిస్టులుగా ప్రసిద్ధి చెందిన ప్రముఖులను ఆహ్వానించి వారిని తగిన రీతిలో గౌరవించుకోవాల్సిన అవసరాన్ని మరువకూడదన్నారు.

సుమారు 500 కోట్ల రూపాయలతో ఈ విగ్రహావిష్కరణ నిర్మాణాన్ని చేపట్టిన ప్రభుత్వం ఒక రెండు కోట్లు కేటాయించి ఇటువంటి మహనీయులను, సామాజిక న్యాయ సంఘాలను, గౌరవించుకోవాల్సిన బాధ్యతను విస్మరించరాదన్నారు. అంబేద్కర్‌కి అదే అసలైన సరైన గుర్తింపుగా నిలుస్తుంది. ఉందు తరాలకు వారి జీవిత చరిత్ర పుస్తకాలను అందుబాటులోకి తీసుకురావాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వానిదే కావాలి.

ప్రజలంతా మరి ముఖ్యంగా తన జీవితాన్నే దళితుల విముక్తి కోసం చేసి అంబేద్కర్ ఆలోచనా విధానంతోనే నిబద్ధతతో, నిజాయితీతో, ఆచరిస్తూ తన ఉద్యోగాన్ని కూడా వదిలేసి సామాజిక న్యాయపోరాటం ఉద్యమాలకు ఊపిరిగా నిలబడిన, సాహిత్య సాంస్కృతిక యోధునిగా, అనేక ప్రభుత్వాలకు సామాజిక ఆర్థిక రాజకీయ సంక్షేమాల అభివృద్ధికి తమ సూచనలను సలహాలను అందిస్తూ అహర్నిశము ప్రజల శ్రేయస్సు కోసం నిత్యకృషివలుడై శతాధిక గ్రంథాలను రచించిన మహాకవి డాక్టర్ కత్తి పద్మారావు తప్పనిసరిగా ఈ ఆవిష్కరణ సభలో ఒక విశిష్ట అతిథిగా, అభినవ అంబేద్కర్‌గా కత్తి పద్మారావు, దళిత జాతి కోసం త్యాగాలు చేసిన అనేక మంది ప్రముఖులు ఈ ఆవిష్కరణ సభలో ఉండి తీరాలి అనే ప్రజల ఆకాంక్షను సఫలీకృతం చేయాల్సిన బాధ్యత, వారిని ఒప్పించి ఎంత శ్రమ కోర్చినా తప్పనిసరిగా ఆవిష్కరణకు తీసుకురావడం సముచితమని భారతదేశ వ్యాప్తంగా అనేక మంది మేధావులు, కవులు, రచయితలు, కళాకారులు, మహిళా సంఘాలు, పోరాట హక్కుల సంఘాలు, అభ్యుదయవాదులు, ప్రజా సంఘాలు, అంబేద్కరిస్టులు కోరుకుంటున్నారు. అప్పుడే ఈ కార్యక్రమం మరింత వన్నెకెక్కుతుంది. ఒక చారిత్రక సందర్భంగా వెలుగొందుతుంది. కొందరు మైలురాళ్లు లాంటి చారిత్రక వ్యక్తులను శక్తులుగా గుర్తించి గౌరవించుకోవాల్సిన నిజమైన సందర్భం ఇదే. నిజమైన అంబేద్కర్ ఆలోచనలను, ఆచరణలో పెట్టడం అంటే వారి రచనలను వెలుగులోనికి తీసుకువచ్చి ప్రజలందరూ అందుబాటులో ఉండేలా చేయడం ప్రభుత్వ కర్తవ్యంగా భావించాలి. మీరు బాధ్యతలను నెరవేరుస్తామని ఈ వేదిక సందర్భంగా ప్రకటించాలి. నిమైన సామాజిక న్యాయం కోసం ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పనిచేయాలి. అదే డాక్టర్ బిఆర్.అంబేద్కర్‌కి అసలైన ఘనమైన నివాళి అవుతుంది. అంబేద్కర్ రచనలను వెలుగులోకి తీసుకు వచ్చినట్లైయితే ప్రజలే ప్రభుత్వాలు ఏమి చేయాలో చెప్పే చైతన్య స్థితిని పొందుతారు. కాబట్టి ఆ దిశగా మీ పయనం ముందుకు కొనసాగాలని సామాజిక న్యాయ ఉద్యమ వేదిక విజ్ఞప్తి చేస్తుంది. అంబేద్కర్ వాదులందరూ ఇదే ఆశిస్తున్నారు. ఆ విశ్వసనీయతను ప్రజలకు కల్పించడం ద్వారా ఈ ప్రభుత్వ విధానాల పట్ల స్పష్టమైన చూపు దళిత, బహుజన, మైనార్టీల స్పష్టమైన చూపు ఉంటుందనేది మరువకూడదు అంటూ సామాజిక న్యాయ ఉద్యమ వేదిక రాష్ట్ర కన్వీనర్ దాసరి ఆదినారాయణ ఆ లేఖలో పేర్కొన్నారు.

04ATP13_04ATP13.qxd 20-01-2024 PM 11:20 Page 1



# ఐదేళ్లు నిద్రపోయి ఇప్పుడే లేచావా ప్రకాష్‌రెడ్డి

- ఎన్నికలకు ముందు తాగునీటీ పేరుతో హడావిడి చేస్తున్నావ్.
- నియోజకవర్గంలో రోడ్లు,ఇతర మౌళిక వసతుల సంగతేంటీ
- భవిష్యత్‌కు గ్యారెంటీలో మాజీ మంత్రి పరిటాల సునీత


సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాల సునీత


మహిళాలకు బాబుష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారెంటీ మేనిఫెస్టో కరపత్రాలను అందజేస్తున్న దృశ్యం

**అనంతపురం రూరల్,జనవరి20(ప్రభాతవార్త:** రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఐదేళ్లు నిద్రపోయి ఇప్పుడే లేచినట్లు ఉన్నారని మాజీ మంత్రి పరిటాల సునీత పేర్కొన్నారు. శనివారం అనంత రూరల్ మండలం పాపంపేట పంచాయితీలో బాబుష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమంను మండల, స్థానిక నాయకులతో కలసి చేపట్టి అంజనేయనగర్, ఉమానగర్,లలితనగర్, సౌభాగ్యనగర్, శాంతినగర్ పరిసర కాలనీలోఆత్మీయ సమావేశాలు నిర్వహించి అనంతరం ఇంటింటికి తిరిగిటీడిపి మిని మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేసి అందులో ఉన్న పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ మేనిఫెస్టోలో మహిళాల కోసం నాలుగు ప్రత్యేక పథకాలను రూపొందించారన్నారు. స్థానికులు రోడ్లు,డ్రైనేజీ,తాగునీటీ సమస్యలు,విద్యుత్ పోలు, వీధిలైట్లు సమస్యలను ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అధికారంలో ఉన్నన్ని రోజులు సంపాదన మీద దృష్టి పెట్టారని ఇప్పుడు ఎన్నికలు వస్తున్నాయని తాగునీటీ పైపులైన్ పేరుతో హడావిడి చేస్తున్నారన్నారు. ఈ చిత్తశుద్ధి ఐదేళ్లపాటు చూపించిఉంటే ప్రజలు ఇన్ని రోజులు ప్లోరైడ్ నీటీతో ఇబ్బందులు పడేవారుకాదన్నారు. ఇప్పుడు ఓట్ల కోసం తాగునీటీ డ్రామాలు ఆడుతున్నారని విమర్శించారు. రూరల్ మండలంలోని కాలనీల్లో ఒక తాగునీటీ సమస్యకాదు రోడ్లు, డ్రైనేజీలు వంటీ సమస్యలు ఎక్కువగా ఉన్నాయన్నారు. అలాగే తాగునీటీ పేరుతో హడావిడి చేస్తున్న ఎమ్మెల్యే రోడ్ల మీద ఎందుకు మాట్లాడం లేదని ప్రశ్నించారు. ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి ఇలాంటీ సమస్యలపై స్పందించకుండా ఎన్నికల ముందు జిమ్మిక్కులు ఎన్ని చేసినా ప్రజలు మిమ్మల్ని నమ్మే పరిస్థితి లేదని చెప్పారు. ఇప్పటికే వైసిపి ఓటమి ఖరారైందన్నారు. ఈకార్యక్రమంలో జనసేన పార్టీ రాయలసీమ మహిళా విభాగం నాయకురాలు పెండ్యాల శ్రీలత,మండల కన్వీనర్,మాజీ కన్వీనర్లు,మాజీ జెడ్పిటిసి,మాజీ సర్పంచులు,మాజీ ఎంపిటిసిలు, మండల నాయకులు,స్థానిక నాయకులు,కార్యకర్తలు,మహిళాలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి కృషి చేయండి

## - సర్వ సభ్య సమావేశంలో ఎమ్మెల్యే సిద్దారెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

**కదిరి, జనవరి 20 ప్రభాతవార్త**

గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను స్థానిక ప్రజా ప్రతినిధులు సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకొచ్చి వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి.సిద్దారెడ్డి పేర్కొన్నారు. శనివారం కదిరి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి అమర్‌నాథ్‌రెడ్డి అధ్యక్షతన మండల సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి శాశ్విత ఆహ్వానితులుగా ఎమ్మెల్యే సిద్దారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కదిరి మండలంలో ఐదు సంవత్సరాల కాలంలో చేసిన అభివృద్దిని ప్రజగతి నివేదికల ద్వారా మండల స్థాయి అధికారులు సభ ముందు ఉంచారు. ఎంపిడిఓ అంజినప్ప మాట్లాడుతూ.. కదిరి మండలంలోని ప్రతి గ్రామంలో సిమెంట్ రోడ్లు, పంచాయితీ అనుసంధానానికి బిటి రోడ్లు, విద్యుత్ లైన్లు, గడపగడప ద్వారా కల్వర్టులు, డ్రైనేజీలు వంటి సమస్యల పరిష్కారానికి సహకరించిన ఎమ్మెల్యేకి సమావేశం తరపున ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి ఆనంద్‌నాయక్, బత్తల రామలక్ష్మమ్మ, జడ్పిటిసి రాధకృష్ణభాయి, వివిధ శాఖల అధికారులు, సర్పంచులు పాల్గొనా న్నరు.

# తెలుగువారి గుండెల్లో చిరస్మరణీయులు ఎన్టీఆర్..!


ఎండ్లబండిలో ఊరేగింపులో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధరేశ్వరి

**మొదటిపేజి తరువాయి...** మద్రాసీయులుగా పిలువ బడిన తెలుగువారికి ఒక ప్రత్యేక చరిత్ర, సంస్కృతి ఉందని విశ్వవేదికపై తెలియజేశారన్నారు. రక్తం పంచు కొని పుట్టినవారిలో ఏదో ఒకలాభాపేక్ష ఉంటుందని ఎన్టీర్‌కు మాత్రం ప్రజలే ఆత్మ బంధువులన్నారు.

**రాయలసీమ అసలుసిసలైన ముద్దుబిడ్డ ఎన్టీఆర్ :** రాయలసీమ అసలు సిసలైన ముద్దుబిడ్డ ఎన్టీఆర్ అని ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్ అన్నారు. విగ్రహావిష్కరణ సభలో ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ పేరు సంచలనమని ఆయన నడిస్తే ఆ సినిమా, ఆయన రాజకీయం చేస్తే రాజకీయం సంచలనంగా నిలిచిందన్నారు. సమాజంలో కాలే కడుపుకు పట్టెడన్నం పెట్టడమే తన సిద్దాంతమన్న మహనీయులన్నారు. సినిమాల నుండి వచ్చారు మీరేం రాజకీయాలు చేస్తారని ప్రశ్నించిన వారికి నోరు మూయించేలా రాష్ట్రంలో సరికొత్త చరిత్ర లిఖించిన వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. కూడు, గూడు, గుడ్డ ఇచ్చి మహిళలకు ఆస్తుల్లో సమాన హక్కు కల్పించి పటేల్, టడ్వాడి వ్యవస్థలను రద్దు చేసింది ఆయనేనన్నారు. హంద్రీనీవా సుజల స్రవంతి పథకం రూపకర్త ఆయనేనని కొనియాడారు. అంతకు ముందు అభిమానులు ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్‌కు క్రేన్ల సాయంతో భారీ గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు సందిరెడ్డి శ్రీనివాసులు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిరంజీవిరెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ పొడపాటి రామానాయుడు, టీడీపీ, బీజేపీ, తదితర పార్టీల నాయకులు రాజకీయాలు, పార్టీలకు అతీతంగా పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భావి తరాలకు చిరుధాన్యం ప్రాధాన్యత తెలపాలి


కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రకృతి వనం ప్రసాద్


బ్రౌచర్లను ఆవిష్కరిస్తున్న అతిథులు నిర్వహకులు

**మొదటి పేజి తరువాయి...** ప్రిన్సిపాల్ శాస్త్రవేత్త సహదేవరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాంఛో ఫెర్రర్ మాట్లాడుతూ.. చిరుధాన్యాల వాడకం తమ చిన్నతనంలో అందరం సాధారణంగా తినే వారమని గుర్తు చేశారు. అయితే ఇప్పుడు వాటి వాడకం తగ్గిందని చెప్పారు. ఫాస్టుఫుడ్ కల్చర్‌పెరగడంతో చిరుధాన్యాల వాడకం తగ్గిందన్నారు. తద్వారా ప్రజల ఆరోగ్యాలు దెబ్బతింటున్నాయని విచారం వ్యక్తం చేశారు. అందుకే మరోమారు ప్రధానంగా వచ్చే తరానికి తమ పూర్వపు ఆహార అలవాట్లు, వాటి వలన కలిగే ఆరోగ్యం గురించి తెలియజేయాల్సిన అవసరముందన్నారు. ప్రధానంగా ఇవి మారిన ఆహార అలవాట్ల మూలంగా వస్తున్నవే అధికంగా ఉంటున్నాయన్నారు. చిరుధాన్యాల వాడకం, ప్రాధాన్యతను అందరికి తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రకృతి వనం ప్రసాద్ మాట్లాడుతూ.. ప్రస్తుత సమాజంలో ఉదయం పూట వ్యాయామం చేసినా జబ్బులు వచ్చిందా అని ప్రశ్నించే పరిస్థితులొచ్చాయన్నారు. అవే ఆరోగ్య నియమాలన్న విషయం మరచి అనారోగ్య సంకేతాలుగా చూస్తున్నారన్నారు. ముందు నుంచి ఆరోగ్య సూత్రాలు, సమతులత ఆహారం తీసుకుంటే చాలా వరకు జబ్బులను తగ్గించుకోవచ్చునన్నారు. మరీ ఆహారపు అలవాట్లకు అనుగుణంగా చిరుధాన్యాల ద్వారానూ అవే రకమైన వంటలు తయారు చేసే ప్రయత్నాలు నేడునడుస్తున్నాయన్నారు. ప్రధానంగా ప్రతి కుటుంబంలోనూ తల్లిదండ్రులు చిరుధాన్యాల ద్వారా రుచికరమైన ఆహారం తయారు చేయడం వాటిని పిల్లలకు అందించడం వంటివి చేయాలని సూచించారు. ఆర్డిటి ప్రోగ్రామ్ డైరెక్టర్లు వైవి.మల్లారెడ్డి మాట్లాడుతూ.. చిరుధాన్యం వాడకం ద్వారా అటు రైతులకు, ఇటు మన ఆరోగ్యాలు రెండింటికీ ఉపయోగం చేకూరుస్తాయన్నారు. రైతుకు ఆదాయం మనం ఆరోగ్యం అన్న విషయాన్ని తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా ప్రజల్లో కొంత వరకైనా అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎఫ్ ఎకాలజీ ప్రతినిధి మురళీ కృష్ణ, మీడియా కోఆర్డినేటర్ రమేష్ సుసర్ల, జన జాగృతి ప్రతినిధి బలరాం, రెడ్స్ ప్రతినిధి భానుజ, స్వచ్ఛ ఖాద్యం ప్రతినిధి విజయభాస్కర్, సిఆర్‌డిఎస్ ప్రతినిధి నిర్మలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవారిని దర్శించుకున్న దగ్గుబాటి పురంధరేశ్వరి

## -సత్కరించి స్వామివారి చిత్రపటాన్ని అందించిన ఈఓ


పెన్నహోబిళంలో లక్ష్మినరసింహస్వామిను దర్శించుకున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధరేశ్వరికు స్వామివారి చిత్రపటాన్ని అందిస్తున్న ఆలయ ఈఓ కె.విజయ్‌కుమార్

**ఉరవకొండ, జనవరి 20 ప్రభాతవార్త**

ఉరవకొండలో ఎన్టీర్ విగ్రహావిష్కరణకు వస్తున్న సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధరేశ్వరి మార్గమధ్యం ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళంలో లక్ష్మినరసింహస్వామిను దర్శించుకున్నారు. ఆమె ఆలయానికి చేరుకోగా ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం లభించింది. స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు చేయించిన దగ్గుబాటి పురంధరేశ్వరికు ఆలయ కార్యనిర్వహణ అధికారి ఘనంగా సత్కరించి స్వామివారి ప్రసాదంతోపాటు చిత్రపటాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట బీజేపీ నాయకులు సందిరెడ్డి శ్రీనివాసులు, చార్లెస్ చిరంజీవిరెడ్డి తదితరులు ఉన్నారు.

# పాలకులకు తమ గోడు వినిపించుకునే హక్కు అంగన్‌వాడీలకు లేదా..!

- మంత్రికు వినతిపత్రం ఇవ్వడానికి వెళ్తే పోలీసులు, నాయకులు అమానుషంగా వ్యవహరించారు - అంగన్‌వాడీల సమ్మె శిబిరంలో ఉరవకొండ ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్


మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్

**ఉరవకొండ, జనవరి 20 ప్రభాతవార్త**

న్యాయమైన డిమాండ్ల సాధనకై 40 రోజులుగా శాంతియుతంగా సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలు ఉరవకొండకు వచ్చిన జిల్లా ఇంచార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికు తమ గోడును వినిపించేందుకు వెళితే పోలీసులు, అధికార పార్టీ నాయకులు కొందరు వారిపట్ల అమానుషంగా ప్రవర్తించారని ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్ వాపోయారు. శనివారం మధ్యాన్నం ఆయన పట్టణంలో అంగన్‌వాడీల సమ్మెశిబిరాన్ని సందర్శించి పెనుగులాటలో గాయపడిన అంగన్‌వాడీలను పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేపయ్యావులకేశవ్ మాట్లాడుతూ పోలీసులఅనుమతితోనే వినతిపత్రం ఇవ్వడానికి ఇద్దరు ముగ్గురు అంగన్‌వాడీలు యత్నించగా పోలీసులు వారిని పక్కకు లాగేస్తుండగా అప్పటిదాకా శిబిరంలోవున్న అంగన్‌వాడీలందరూ రోడ్డుపైకి రావాల్సి వచ్చిందన్నారు. ఈక్రమంలోనే పోలీసులు వారిని మెడలకు తాళ్ళువేసి పక్కకు లాగేయగా అనేకమంది గాయపడ్డారన్నారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్‌ను ఎవరు చూస్తున్నారో కూడా తెలియని పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. పాలించే రాజు శత్రువులపట్ల భయంకరంగా తనవారిపట్ల ప్రేమగా ఉండాలని అయితే రాష్ట్రంలో మాత్రం ముఖ్యమంత్రి జగన్ తనవారి పట్లే రాక్షసంగా ఉన్నారని వాపోయారు. కేవలం 80 రోజులు ఈ ప్రభుత్వం పతనం అవుతుందన్న ఎమ్మెల్యే అమరావతిలో మహిళా రైతులను చీరలిప్పి కొట్టిన, అంగన్‌వాడీలను చీరలులాగి కొట్టిన ఉసురు ఈ ప్రభుత్వానికి తప్పక తగులుతుందన్నారు. అంగన్‌వాడీలకు చంద్రబాబు 100శాతం మద్దతుగా ఉన్నారని ఆయనే గతంలో ఒక్కసారి 4వేల రూపాయలమేర జీతం పెంచారన్నారు. తెలంగాణ కంటే ఎక్కువ జీతం ఇస్తానని జగన్ అంగన్‌వాడీలను మోసం చేశారని మండిపడ్డారు.

# 2024 ఓటర్ల తుది జాబితాపై సమీక్ష


సమీక్షలో మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అబ్జర్వర్ మురళీధర్ రెడ్డి

**శ్రీసత్యసాయిజిల్లా , జనవరి 20, ప్రభాతవార్త ప్రతినిధి:**

ఈ నెల 22న ఓటర్ల జాబితా పూర్తీ కానున్న నేపథ్యంలో 2024 సంవత్సరం ఓటర్ల తుది జాబితాపై జిల్లా ఎలక్టోరల్ అబ్జర్వర్ డి.మురళీ ధర్ రెడ్డి శనివరాం ఉదయం జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలు నందు సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్ష నందు జిల్లా సంయుక్త కలెక్టర్ అభిషేక్‌కుమార్, డిఆర్ఓ కొండయ్య, పుట్టపర్తి ఆర్‌డిఓ భాగ్యరేఖ, ధర్మవరం ఆర్‌డిఓ రమేష్ రెడ్డి, ఈఆర్ఓలు, ఎలక్షన్ విభాగం డిప్యూటీ తహాశీల్దార్ మైనుద్దీన్ తదిరులు పాల్గొన్నారు. మురళీధర్ రెడ్డి సమీక్షిస్తూ జిల్లాలో ఉన్న పోలింగ్ కేంద్రాలు, ఓటర్ల వివరాలు తదితర అంశాల గురించి అధికారుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ అభిషేక్‌కుమార్ పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా పలు అంశాలను వివరించారు. ఈ సందర్భంగా తుది జాబితా తయారీపై ఎన్నికల అబ్జర్వర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్నికల కమీషన్ అనుమతి రాగానే గుర్తింపు కలిగిన రాజకీయ పార్టీలకు ఓటర్ల జాబితాను సమర్పించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

# సచివాలయం, రైతుభరోసా కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే కేతిరెడ్డి

**తాడిపత్రిరూరల్, జనవరి 20 ప్రభాతవార్త**


సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

మండలంలోని వెంకటరెడ్డిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయం, హెల్త్ సెంటర్, రైతు భరోసా కేంద్రాలను శనివారం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసి రాష్ట్రంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల ఇంటి ముంగిటికే చేరుతున్నాయన్నారు. రైతు బాగుంటే రాష్ట్రం బాగుంటుందనే ఉద్దేశ్యంతో రైతు భరోసా కేంద్రాల ఏర్పాటు చేశారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, సచివాలయం, రైతు భరోసా కేంద్రాల సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు. అదేవిధంగా సజ్జలదిన్నె గ్రామ సమీపంలోని డాక్టర్ వైఎస్‌ఆర్ గ్రామీణ పార్కును ఎమ్మెల్యే సందర్శించారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి కురుబ రమణమ్మ, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బలవంతంగా ఎవరినీ సభకు పిలుచుకొని రావద్దు..!

- అలాంటివారొస్తే సభ జరుగుతుండగానే వెళ్లిపోతారు..మీడియాకు న్యూస్ అవుతుంది
- సమీక్షా సమావేశంలో అధికారులకు సూచించిన జిల్లా ఇంచార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి
- డీఆర్‌డీఏ, మెప్మా అధికారులు సమన్వయం చేసుకొని సభ దిగ్విజయం చేయాలని సూచన


మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో కొనసాగిన సమీక్షా సమావేశం దృశ్యం


హాజరైన వివిధ శాఖల జిల్లా, డివిజినల్, మండలాల అధికారులు

**ఉరవకొండ, జనవరి 20 ప్రభాతవార్త**

వైఎస్సార్ ఆసరా 4వ విడత సాయాన్ని డ్వాక్రా సంఘాల మహిళల బ్యాంకు ఖాతాల్లోకి జమ చేయడానికిగాను ఉరవకొండకు వస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి సభకు మహిళలు ఎవరినీ బలవంతంగా పిలుచుకొని రావద్దని జిల్లా ఇంచార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సూచించారు. 23న ముఖ్యమంత్రి ఉరవకొండ పర్యటన ఏర్పాట్లపై శనివారం ఆయన పట్టణంలోని తొగటవీర క్షత్రిక కళ్యాణ మండపంలో కలెక్టర్ బి.గౌతమి, ముఖ్యమంత్రి ప్రోగ్రాం కో ఆర్డినేటర్ తలశిల రఘురాం, ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, ఏపీఐఐసీ ఛైర్మెన్ మెట్టు గోవిందరెడ్డి, హిందూపురం ఎంపీ గోరంట్ల మాధవ్, పెనుకొండ ఎమ్మెల్యే శంకర్‌నారాయణ, ఎమ్మెల్సీ మంగమ్మ, ఉన్నత విద్యా మండలి సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి, జిల్లా పరిషత్ సీఈఓ వైఖోమ్ నిదియా దేవి, అనంతపురం నగర పాలకసంస్థ కమీషనర్ మేఘ స్వరూప్ తదితరులతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పర్యటన మధ్యాన్నం 1 గంట సమయానికి ముగుస్తుందన్నారు. ఉరవకొండ వేదికగా రాష్ట్రంలోని 78.76 లక్షల మంది డ్వా క్రా మహిళల బ్యాంకు ఖాతాల్లోకి 6,379 కోట్ల రూపాయలను జమ చేయనునా న్నరన్నారు. డీఆర్‌డీఏ, మెప్మా అధికారులు సమన్వయం చేసుకొని సభకు వచ్చే వారికి భోజనం, స్నాక్స్, తాగునీటి సదుపాయం కల్పించాలన్నారు. సభా స్థలి వద్ద అంబులెన్స్‌లు ఏర్పాటు చేయాలని, అధికారులు వారికి సూచించిన పనులను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడానికి ముఖ్యమంత్రి జగన్ వస్తున్నారని వివరించారు. మహిళలు ఆర్థికంగా బలోపేతం కావడానికి ఈ డబ్బు ఎంతగానో ఉపయోగపడుతుందని మహిళలు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. కలెక్టర్ బి.గౌతమి మాట్లాడుతూ అన్ని శాఖలు సమీష్టిగా పనిచేసి ముఖ్యమంత్రి పర్యటనను సజావుగా, విజయవంతం అయ్యేలా చూద్దామన్నారు. ప్రధాన వేదిక హెలీప్యాడ్ అన్ని ప్రాంతాల్లో ఎలాంటి సమస్యలు రాకుండా పటిష్టమైన పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రధాన వేదిక ఏర్పాటు, లబ్దిదారులతో మాటామంతి, వీఐపీ, వాహనాల పాసులు, పార్కింగ్, ఎల్1, ఎల్2 జాబితాల తయారు, గ్యాలరీల ఏర్పాటు అంశాలను వివరించారు. ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి తొలిసారి ముఖ్యమంత్రి హోదాలో ఉరవకొండకు వస్తున్నారని పర్యటన విజయవంతం చేద్దామన్నారు. ఆయన ఉరవకొండ ప్రాంత పలు సమస్యలు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకంగా ముఖ్యమంత్రి జగనోమహన్‌రెడ్డి పర్యటన జరుగబోతోందని అన్నారు. 23న మహిళలు వేలాదిగా పండగ వాతావరణంలో సీయం సభకు తరలివస్తారనా న్నరు. ఈ సమావేశంలో ఏడీసీసీ బ్యాంకు ఛైర్‌పర్సన్ లిఖిత, ఆర్టీసీ జోనల్ ఛైర్మెన్ మంజుల, అడిషనల్ ఎస్పీ విజయభాస్కర్‌రెడ్డి, గుంతకల్లు ఆర్డీఓ శ్రీనివాసులురెడ్డి, డీఆర్‌డీఏ పీడీ నరసింహారెడ్డి, మెప్మా పీడీ విజయలక్ష్మి, ఐసీడీఎస్ పీడీ శ్రీదేవి, డీఎంహెచ్ఓ డాక్టర్ దేవి, డీపీఆర్ఓ గురుస్వామిశెట్టి, డ్వామా పీడీ వేణుగోపాల్‌రెడ్డి, జిల్లా పరిశ్రమల కేంద్రం జీయం నాగరాజరావు, సమగ్ర శిక్ష ఏపీసీ వరప్రసాద్, జిల్లా వ్యవసాయాధికారి ఉమామహేశ్వరమ్మ, హార్టికల్చర్ డీడీ రఘునాథరెడ్డి, ఏపీఎంఐపీ పీడీ ఫిరోజ్‌ఖాన్, పీఆర్ ఎస్ఈ భాగ్యరాజ్, డీటీసీ వీర్రాజు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ హసాన్‌బాషా, డీఈఓ నాగరాజు, ఆర్అండ్‌బీ ఎస్ఈ ఓబుల్‌రెడ్డి, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ సురేంద్ర, డీఎస్ఓ శోభారాణి, తహశీల్దార్ శ్రీధరమూర్తి, ఎంపీడీఓ అమృత్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# వైకాపాలో అసమ్మతి నేతల ఇళ్లకు మంత్రి పెద్దిరెడ్డి

- అభ్యర్థుల విజయానికి కృషి చేయండి - వైసిపి పార్టీతోనే భవిష్యత్తు


మాజీ ఎమ్మెల్యే మోహన్‌రెడ్డి నివాసంలో కడపలతో మాట్లాడుతున్న మంత్రి పెద్దిరెడ్డి

**కదిరి, జనవరి 20 ప్రభాతవార్త**

కదిరి నియోజకవర్గంలో వైసీపీలో నెలకొన్న అసమ్మతి నాయకులతో నాయకుల ఇళ్లకు రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వెళ్లి బుజ్జగించారు. ఈసందర్భంగా కదిరినియోజకవర్గంలో సిట్టింగ్ ఎమ్మెల్యేనుకాదని నూతనసమన్వయ కర్తను నియమించడంతో అధికారపార్టీలో అసమ్మతినెలకొంది. దీంతో నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన ఎంపిపిలు, జడ్పిటిసిలు మున్సిపాలిటీలోని పలువురు కౌన్సిలర్లు మూకుమ్మడిగా రాజీనామా చేశారు. ప్రజా ప్రతినిధుల రాజీనామాలను అధికార పార్టీ అధిష్టానం ఏ మాత్రం పట్టించుకోకపోవడంతో అసమ్మతి మరింత రాజుకుంది. మంత్రి పెద్దిరెడ్డి కదిరి పర్యటనకు రావడంతో సిట్టింగ్ ఎమ్మెల్యే సిద్దారెడ్డి వివిధమండలాల ఎంపిపిలు, జడ్పిటిసిలు హాజరు కాలేదు. ద్వితీయ శ్రేణి నాయకుల్లో మరింత ఆందోళన నెలకొంది. ముందుగా గాండ్లపెంట మాజీ జడ్పిటిసి, రిటైర్డ్ ఉపాధ్యాయులు వెకటరామిరెడ్డి ఇంటికి సమన్వయ కర్త మగ్బుల్, మాజీ మంత్రి మహ్మద్ షాకీర్, మున్సిపల్ ఛైర్‌పర్సన్ పరికి నజిమున్నీసా సాధిక్‌లతో కలిసి మంత్రివెళ్లారు. పార్టీకోసం పని చేయండి భవిష్యత్తులో గుర్తింపు ఇస్తామని బుజ్జగింపు చర్యలు చేపట్టారు. ఆ వెంటనే మాజీ ఎమ్మెల్యే కడపల మోహన్‌రెడ్డి నివాసానికి వెళ్లారు. పుట్టపర్తి, కదిరి నియోజకవర్గంలో వైసీపీ అభ్యర్థుల గెలుపుకు సహకరించాలని త్వరలోనే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డితో కలిసి మీకు నామినేటెడ్ పదవులు ఇచ్చే విషయమై చర్చిస్తామని, మాజీ ఎమ్మెల్యేకు తెలపడంతో ముఖ్యమంత్రికి కలవాల్సిన అవసరం లేదు. పార్టీ అభ్యర్థనకు నా వంతు కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. మాజీ సమన్వయ కర్త ఇస్మాయిల్ ఇంటికి చేరుకుని కలిసి కట్టుగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మంత్రితోపాటు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అందరి సహకారంతో జెఎన్‌టియుని అభివృద్ధి పథంలో తీసుకెళ్తా

## - జెఎన్‌టియుఏ విసి శ్రీనివాసరావు


బాధ్యతలు స్వీకరిస్తున్న జెఎన్‌టియు విసి శ్రీనివాసరావు

**అనంతపురం సిటీ, జనవరి 20 ప్రభాతవార్త**

అందరి సహకారంతో జెఎన్‌టియుఏను అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని జెఎన్‌టియుఏ విసి శ్రీనివాసరావు పేర్కొన్నారు. జెఎన్‌టియుఏ విసిగా శ్రీనివాసరావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. జెఎన్‌టియుఏ అభివృద్ధికి ప్రతి ఉద్యోగి సహకారాన్ని అందించాలని కోరారు. రాబోవు కాలంలో యూనివర్సిటీని ఉన్నత స్థానానికి తీసుకెళ్లేందుకు తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. అంతకు మునుపు నూతన విసి శ్రీనివాసరావుకు రిజిస్ట్రార్ శశిధర్, రెక్టార్ విజయ్‌కుమార్‌లతోపాటు డైరెక్టర్లు సిబ్బంది పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. కార్యక్రమంలో పలువురు ఆచార్యులు, బోధనేతర సిబ్బంది, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికు అంగన్‌వాడీల నిరసన సెగ..!

**మొదటిపేజి తరువాయి...** పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలమైదానాన్ని పరిశీలించడానికి బయలు దేరారు. దీంతో విషయం తెలుకున్న అంగన్‌వాడీలు ఆయన కాన్వాయ్‌కు తహశీల్దార్ కార్యాలయం ముందు ప్రధాన రోడ్డులో అడ్డుపడ్డారు. మా న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, మాకు సమాధానం చెప్పి వెళ్లాలని ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికు వ్యతిరేఖంగా నినాదాలతో హోరెత్తించారు. దీంతో పోలీసులు పదుల సంఖ్యలో అంగన్‌వాడీలను చుట్టుముట్టి వారిని పక్కకు లాగేయడానికి ప్రయత్నించగా అంగన్‌వాడీలు, వారికి మద్దతుగా ఉద్యమం నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు మధుసూదన్, రంగారెడ్డి, చెన్నరాయుడులు తీవ్రంగా ప్రతిఘటించారు. దీంతో అంగన్‌వాడీలు, పోలీసులకు మధ్య తీవ్రస్థాయిలో పెనుగులాట చోటు చేసుకొంది. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, కలెక్టర్, ఇతర ప్రజాప్రతినిధులు అరగంటపాటు వాహనాల్లో ఉండిపోవాల్సి వచ్చింది. చివరగా డీఎస్పీ నరసింహప్ప నేతృత్వంలో పోలీసులు రోప్ పార్టీల సాయంతో అంగన్‌వాడీలను, సీపీఎం, సీపీఐ నాయకులను పక్కకు లాగిపడేసి మంత్రి కాన్వయ్ ముందుకు వెళ్లడానికి దారిచ్చారు. ఈక్రమంలో పోలీసులతో జరిగిన పెనుగులాటలో 8 మంది వరకు అంగన్‌వాడీలు గాయపడ్డారు. ఒకరిద్దరి కాళ్ళు, చేతులు విరిగినట్లు తెలుస్తుండగా మిగిలిన వారికి తలకు గాయాలయ్యాయి. మంత్రి జూనియర్ కళాశాల మైదాన్ని పరిశీలించిన అనంతరం వచ్చిన రోడ్డు గుండా వెళ్లకుండా పట్టణంలోని పాత బళ్లారి రోడ్డు ద్వారా బైపాస్‌కు చేరుకొని డిగ్రీ కళాశాల మైదానాన్ని పరిశీలించి తిరిగి అదే దారి గుండా పట్టణంలోని లత్తవరం రోడ్డులోగల తొగటవీర క్షత్రియ కళ్యాణ మండపంకు చేరుకొని ముఖ్యమంత్రి జగన్ పర్యటన ఏర్పాట్లపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు.